www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 7 జులై 2025



నేడు మాజీ సిఎం వైఎస్‌. జగన్‌ రాక

ప్రజాశక్తి - పులివెందుల టౌన్‌

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ అధినేత వైఎస్‌ జగన్మోహన్‌రెడ్డి రెండు రోజుల జిల్లా పర్యటనకు రానున్నారు. సోమవారం బెంగళూరు నుంచి హెలికాప్టర్‌ ద్వారా సాయంత్రం ఐదు గంటలకు పులివెందులకు చేరుకొని ఆ రోజు రాత్రి పులివెందులలో బస చేయనున్నారు. మంగళవారం ఉదయం 6.45 గంటలకు పులివెందులలోని తన స్వగృహం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 7.30గంటలకు ఇడుపులపాయలోని వైఎస్‌ఆర్‌ ఘాట్‌ వద్దకు చేరుకుంటారు. అక్కడ వైఎస్‌ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా 8.15 గంటల వైఎస్‌ఆర్‌ సమాధికి నివాళులర్పిస్తారు. అనంతరం రోడ్డు మార్గాన బయలుదేరి 8.45 గంటలకు పులివెందుల క్యాంప్‌ కార్యాలయానికి చేరుకుంటారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో మమేకం కానున్నారు. అనంతరం బెంగళూరుకు బయలుదేరుతారని వ్యక్తిగత కార్యదర్శి నాగేశ్వర్‌ రెడ్డి తెలిపారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - బద్వేలు

ఈనెల 9న నిర్వహించబోయే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆవాజ్‌ జిల్లా అధ్యక్షులు పి. చాంద్‌బాషా, పట్టణకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌. అబ్దుల్‌ సత్తార్‌, ఎస్‌. అన్వర్‌బాషా పిలుపునిచ్చారు. స్థానిక ఆవాజ్‌ కార్యాలయంలోఆవాజ్‌ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్న సమ్మెకు ఆవాజ్‌ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని, కార్మికుల ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కాల రాస్తున్నారని, నాలుగు లేబర్‌ కోడ్‌ లను తీసుకొచ్చి బడా కంపెనీల యాజమాన్యాలను అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల శ్రమ దోపిడీని దోచుకు తినే విధంగా చట్టాలను మారుస్తున్నారు నాలుగు కోడ్‌ లను రద్దు చేయాలన్నారు సమ్మెలో కార్మికులు, కర్షకులు, ప్రజాసంఘాల నాయకులు మేధావులు, కళాకారులు, మేధావులు ప్రతి ఒక్కరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆవాజ్‌ నాయకులు రహీం ,కేబి రసూల్‌ ,అల్లా బకాష్‌ ,ఖాజా గౌస్‌, అబ్దుల్లా , హనీఫ్‌ పాల్గొన్నారు

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు డివైఎఫ్‌ఐ మద్దతు

కార్మిక చట్టాలను హరించే విధంగా తెస్తున్న లేబర్‌ చట్టాలను రద్దు చేయాలని, మరిన్ని డిమాండ్లతో దేశవ్యాప్తంగా ఈ నెల 9న చేస్తున్న సార్వత్రిక సమ్మె కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య మద్దతు ఇస్తుందని, ఈ సమ్మెలో నిరుద్యోగ యువత పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం.చిన్ని, వీరనాల.శివకుమార్‌ తెలిపారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో విలకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పని గంటల విధానాన్ని పెంచి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా తెస్తున్న నాలుగు లేబర్‌ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్‌ చేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ దిశగా కేంద్రం అడుగులు వేస్తూ కారు చౌకగా అంబానీ, అదానీ కార్పొరేట్‌ శక్తులకు తాకట్టు పెడుతున్నదన్నారు. నరేంద్ర మోడీ అధికారం లోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి అవన్నీ గాలి మాటలు లాగానే మిగిలిపోయాయని చెప్పారు. కడప ఉక్కు పరిశ్రమ వస్తే నిరుద్యోగ యువతకు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. విభజన హామీలు రాబట్టడంలో విఫలం చెందిందని చెప్పారు. కేంద్రం నిర్లక్ష్యానికి దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, రైతాంగ, వ్యవసాయ కార్మిక రంగాలు చేస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు యువజన సంఘం మద్దతు తెలుపుతున్నదని, ఈ సమ్మెలో నిరుద్యోగ యువత పాల్గొనాలని పిలుపునిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బా నర్సింహులు, నగర కార్యదర్శి విజయ్‌ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డివైఎఫ్‌ఐ నాయకులు

ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విద్యుత్‌ రంగ ఉద్యోగులు, కార్మికులు విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్‌ ఎలక్ట్రిసిటీ స్టాఫ్‌ అండ్‌ వర్కర్స్‌ యూనియన్‌ రాష్ట్ర అధ్యక్షులు బండి రామలింగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కడపలో విద్యుత్‌ శాఖ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2003 విద్యుత్‌ చట్టానికి ప్రతిపాదిస్తున్న సవరణలు విద్యుత్‌ రంగాన్ని ప్రయివేటీకరణ వైపు నెట్టే కుట్రగా విమర్శించారు. 'ఇది లక్షలాది కార్మికుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రమాదకర చర్య. ప్రభుత్వ విధానాల పట్ల నిరసనగా, హక్కుల పరిరక్షణకు జూలై 9 సమ్మె ముఖ్యమైన మలుపు కావాలని పేర్కొన్నారు.

యాంటీ రేబిస్‌ టీకాలు వేయించాలి : కలెక్టర్‌



టీకాలు వేస్తున్న పశుసంవర్ధకశాఖ జెడి శారదమ్మ

ప్రజాశక్తి - కడప అర్బన్‌

జంతు ప్రేమికులు తమ పెంపుడు శునకాలకు తప్పనిసరిగా యాంటీ రేబిస్‌ టీకాలు వేయించి జంతు సంక్రమిత వ్యాధులను నివారించాలని కలెక్టర్‌ శ్రీధర్‌ చెరుకూరి పిలుపునిచ్చారు. ఆదివారం ప్రపంచ జూనోసిస్‌ దినోత్సవం సందర్భంగా ఉచిత రాబిస్‌ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని స్థానిక పశుసంవర్ధక శాఖ పాలీ క్లినిక్‌ కార్యాలయంలో నిర్వహించారు. కలెక్టర్‌ శ్రీధర్‌ యాంటీ రేబిస్‌ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి జంతువులకు జూనొసిస్‌ (జంతు సంక్రమిత) వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. లూయిపాశ్చర్‌ శాస్త్రవేత్త మొదటిసారిగా 1885, జులై 6న కుక్క కాటుకు గురైన బాలుడికి రాబిస్‌ వ్యాధి రాకుండా టీకాను విజయవంతంగా కనుగొన్నాడని తెలిపారు. దీంతో నాటి నుంచి రోజును జునొసిస్‌ డేగా జరుపుకుంటూ పెంపుడు శునకాలకు యాంటి రేబిస్‌ టీకాలు వేస్తున్నారన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఉచిత రేబిస్‌ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. జిల్లాలో దాదాపు 17వేల డోసులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పెంపుడు జంతువుల ప్రేమికులందరూ వ్యాక్సినేషన్‌ వేయించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారీగా మండలాల్లో గ్రామాల్లో పశు వైద్యశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత రేబిస్‌ టీకాలను వేస్తున్నట్లు పేర్కొన్నారు. పెంపుడు జంతువులు ప్రస్తుత కాలంలో కుటుంబాల్లో భాగాలుగా ఉన్నాయని తెలిపారు. వాటి సంరక్షణ తోపాటు వాటి నుంచి మనం కూడా సురక్షితంగా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు. జంతు ప్రేమికులందరూ జంతు సంక్రమిత దినోత్సవాన్ని గుర్తుంచుకుని యాంటి రేబిస్‌ వ్యాక్సినేషన్‌ చేయించుకోవాలని కోరారు. జంతువుల మధ్య ఉండే పశు వైద్య డాక్టర్లు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా వ్యాక్సినేషన్‌ నిర్వహించాలని చెప్పారు. ఈ నెల 7 నుంచి 14 వరకు నిర్వహించే పశుగ్రాస వారోత్సవాల పోస్టర్‌ను పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి కలెక్టర్‌ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి శారదమ్మ, డిడి రంగస్వామి, ఇన్చార్జి డిడి శ్రీనివాసరెడ్డి, ఏడి డాక్టర్‌ సుబ్బరాయుడు, ఏడి డాక్టర్‌. నేతాజీ, ఏడి డాక్టర్‌ మాధవి, డాక్టర్‌ సంధ్యారాణి, డాక్టర్‌ చాంద్‌ బాషా, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. **కాశినాయన :** మన ఇళ్లల్లో పెంచుకునే ప్రతి జంతువుకూ తప్పనిసరిగా టీకాలు వేయించాలని నర్సాపురం ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి పుష్ప పేర్కొన్నారు. శనివారం ఆమె ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇళ్లలో పెంచుకునే జంతువులకు టీకాలు వేయించాలని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది బాలయ్య, శ్రీనాథ్‌, నిర్మల, ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్‌టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధిగా సుదర్శన్‌ రాయల్‌

ప్రజాశక్తి - కడప అర్బన్‌



వైఎస్‌ఆర్‌యుసి రాష్ట్ర అధికార ప్రతినిధిగా సుదర్శన్‌ రాయల్‌ను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా సుదర్శన్‌ రాయల్‌ మాట్లాడుతూ పదవి ఇచ్చిన జగన్మోహన్‌ రెడ్డికి, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైసిపి రాష్ట్ర జాయింట్‌ సెక్రటరీగా ఇస్మాయిల్‌

కమలాపురం: వైసిపి రాష్ట్ర జాయింట్‌ సెక్రటరీగా కమలాపురానికి చెందిన మైనార్టీ యువనాయకుడు ఇస్మాయిల్‌ నియమితులయ్యారు. తనను పదవికి ఎంపిక చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌.జగన్మోహన్‌ రెడ్డికి, వైసిపిఇ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డికి, కడప ఎంపీ వైఎస్‌.అవినాష్‌ రెడ్డికి, కమలాపురం ఇన్‌ఛార్జి నరేన్‌ రామాంజుల రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను శక్తివంచన లేకుండా పార్టీ విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

రాష్ట్ర పంచాయతీరాజ్‌ విభాగ ప్రధాన కార్యదర్శిగా చీర్ల సురేష్‌ యాదవ్‌

చెన్నూరు : రాష్ట్ర పంచాయతీరాజ్‌ విభాగ ప్రధాన కార్యదర్శిగా కమలాపురానికి చెందిన చీర్ల సురేష్‌యాదవ్‌ నియమితులయ్యారు. తనను పదవికి ఎంపిక చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌.జగన్మోహన్‌రెడ్డికి, వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌ రెడ్డికి, కడప ఎంపీ వైఎస్‌.అవినాష్‌ రెడ్డికి, కమలాపురం ఇన్‌ఛార్జి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



బిటియు నూతన రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు

బిటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మేకల శివార్జున, సుదర్శన్‌ బాబు

ప్రజాశక్తి - కడప అర్బన్‌ : నూతనంగా బహుజన టీచర్స్‌ యూనియన్‌ ఆఫ్‌ ఆంధ్ర ప్రదేశ్‌ (బిటియుఎపి) నూనత కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షునిగా మేకల శివార్జున, ప్రధాన కార్యదర్శిగా సి.సుదర్శన్‌ బాబు, కోశాధికారిగా ఎ.రాజబాబు, రాష్ట్ర కార్యదర్శులుగా ఎం. గంగరాజు, కె.గంగాధర్‌, ఎం.శ్రీదేవి, ప్రేమ సాగర్‌, నిత్య ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఉపాధ్యాయులు ఎన్నుకున్నారు. వైఎస్‌ఆర్‌ కడప జిల్లా కమిటీకి సంబంధించి జిల్లా అధ్యక్షునిగా మేంద్ర గుత్తి గంగరాజు, ప్రధాన కార్యదర్శిగా బేరి మోహన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా కట్టా గంగాధర్‌, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వల్లభాయి సురేంద్రగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మేకల శివార్జున మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా బిటి యుఎపిని ఏర్పాటు చేశామన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ప్రయత్నిస్తామని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యా భివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. సమస్యల పరిష్కారంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో సమీర్‌ బాష, విక్టర్‌, సుబ్బరా యుడు, సుభాష్‌ బాబు, నరసింహ, డి.శ్రీనివాసులు, జయరాజు, జయరాముడు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి- కడప/కడప అర్బన్‌ : బాబు జగ్జీవన్‌ రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్‌ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్‌, కదిరి ప్రసాద్‌ గౌడ్‌ అన్నారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌ రామ్‌ వర్ధంతిని జిల్లా కాంగ్రెస్‌ ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్‌, కదిరి ప్రసాద్‌ గౌడ్‌ ఆధ్వర్యంలో నిర్వహించారు. జగ్జీవన్‌ రామ్‌ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్‌, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ గౌస్‌ పీర్‌, షేక్‌ నీలం, ముబారక్‌, కమాల్‌బాష, పి.డి. సంజయ్‌ కాంత, హమీద్‌, సిద్దిక్‌ షామీర్‌ హుస్సేన్‌, పఠాన్‌ రహమతుల్లా ఖాన్‌ పాల్గొన్నారు. **వైసిపి ఆధ్వర్యంలో..** బాబు జగ్జీవన్‌ రామ్‌ చిత్రపటానికి పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌ బాష, నగర మేయర్‌ సురేష్‌ బాబు, పార్టీ పరిశీలకులు అజయ్‌ రెడ్డి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు. **పిఆర్‌ఎస్‌ వైఎఫ్‌ ఆధ్వర్యంలో..** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌ రామ్‌ 39వ వర్ధంతి సందర్భంగా పిఆర్‌ఎస్‌ వైఎఫ్‌ ఆధ్వర్యంలో కడప నగరంలోని బాబు జగ్జీవన్‌ రామ్‌ సర్కిల్‌లో బాబు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో పిఆర్‌ఎస్‌ వైఎఫ్‌ రాష్ట్ర కన్వీనర్‌ కన్నెలూరు శంకర్‌, జిల్లా కన్వీనర్‌ ఓరుగంటి నాగేంద్రబాబు,కనకరాజు, ఆది పాల్గొన్నారు.

30న ఎస్‌సి, ఎస్‌టి చైతన్య వేదిక సభ

ప్రజాశక్తి - కడప అర్బన్‌

ఎస్‌సి, ఎస్‌టి చైతన్య వేదిక సభను జయప్రదం చేయాలని ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, సంఘ సేవకులు సయ్యద్‌ సలావుద్దీన్‌ పిలుపునిచ్చారు. ఆదివారబాబు జగ్జీవన్‌ రామ్‌ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చైతన్య వేదిక పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రం లో బడుగు, బలహీన వర్గాల వారి పై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, మానభంగాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని చెప్పారు. వాటిని అరికట్టే స్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం లేవని వాపోయారు. ఆంధ్ర ప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిందని తెలిపారు. దళితులకు చేసింది ఏమి లేదని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టిలపై దాడులు జరుగుతుంటే అరికట్టలేని స్థితి అటు బోనిచ్చి వారిపై కేసులు కూడా నమోదు చేయలేని స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని విమర్శించారు. కార్యక్రమంలో ఆర్‌.ఎ.కె.రాజా, ఎదురురు బాబు, కలమిట్ట విలియం, సుబ్బారావు, దళిత భూసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దులపల్లి ఓబులపతి, దళిత మిత్రమా అధ్యక్షులు కైపు రామాంజినేయులు, స్టూడెంట్‌ రాష్ట్ర కార్యదర్శి కొడవటికంటి నాగరాజు, ఠ్యద్బక్షఖ్యస్సీ సంక్షేమ సంఘం నాయకులు, సుబ్బరాయుడు, కనకరాజు, వెంకటసుబ్బయ్య, రమణ, రాము, కృష్ణయ్య, కుమార్‌, ప్రేమ్‌, అశోక్‌, గంగాధర్‌, సురేష్‌, రామకృష్ణ పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కాలువ పనులకు పెద్దపీట

- రూ.25 కోట్లతో ప్రతిపాదనలు అందజేత
- 1.20 లక్షల ఎకరాలు సాగులోకి తేవాలి
- తెలుగుగంగ ప్రాజెక్ట్స్‌ సూపరింటెండెంట్‌ డి.వెంకటరామయ్య

ప్రజాశక్తి - కడప ప్రతినిధి



ముఖా ముఖి..

బ్రహ్మంసాగర్‌ కాల్వల పనులకు పెద్దపీట వేశాం. ఈమేరకు రూ.25 కోట్లతో మరమ్మతులను పూర్తి చేయడంపై దృష్టి సారించాం. దీంతో 1.20 లక్షల ఎకరాలకు నీరందించడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నాం. ఇందుకు గానూ జిబిఒ, ఒబిసి పనుల్లో కదలిక నేపథ్యంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నంద్యాల-కడప జిల్లా సరిహద్దు ప్రాంతంలోని 98 కి.మీ నుంచి 108 కి.మీ వరకు కాల్వల పనుల్ని పూర్తి చేస్తే పూర్తి స్థాయిలో ఆయ కట్టు స్థిరీకరణకు అవకాశాలు ఉంటాయని పేర్కొంటున్న తెలుగుగంగ ప్రాజెక్ట్స్‌ సూపరింటెండింగ్‌ ఆఫీసర్‌ డి.వెంకటరామయ్యతో ముఖాముఖి...

తెలుగు గంగ కాల్వ మరమ్మతుల గురించి చెప్పండి?

నంద్యాల జిల్లాలోని 98 కి.మీ నుంచి కడప జిల్లాలోని 108 కి.మీ వరకు ఏడు కిలోమీటర్ల వ్యవధిలో ఏడు రకాల గండ్లు పడిన సంగతి తెలిసిందే. తాత్కాలిక అవసరాల రీత్యా గండ్లకు కాల్వలోని ఒండ్రు మట్టిని తోసినప్పటికీ గండ్లు పండే అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో రూ.25 కోట్లతో ప్రతిపాదనలు అందజేశాం. రాష్ట్రప్రభుత్వ ఆమోదం లభించిన వెంటనే పనులు చేపడతాం.

'గంగ' కాల్వ సామర్థ్యం ఎంత?

తెలుగుగంగ కాల్వ ఐదు టిఎంసిల నీటి ప్రవాహ సామర్థ్యాన్ని కలిగి ఉంది. అక్కడక్కడా గండ్లు పడిన నేపథ్యంలో 2,500 క్యూసెక్కులు మాత్రమే సరఫరా అవుతోంది. రిజర్వాయర్‌లోకి నీటి ప్రవాహం చేరుకునే సరికి 1500 క్యూసెక్కులకు పడిపోతోంది. ఫలితంగా బ్రహ్మంసాగర్‌ జలాశయం పూర్తిస్థాయి జలకళను సంతరించుకోవడానికి ఎక్కువ సమయం తీసుకుంటోంది.

సాగర్‌ నిల్వ సామర్థ్యం ఎంత?

17 టిఎంసిల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రస్తుతం అనుబంధ రిజర్వాయర్లలోని నిల్వలతో కలిపి లెక్కిస్తే నాలుగు నుంచి ఆరు టిఎంసిల నిల్వ ఉంది.

సాగర్‌ ఆయకట్టు విస్తీర్ణమెంత?

బ్రహ్మంసాగర్‌ కింద 1.56 లక్షల ఎకరాల విస్తీర్ణం ఉంది. ఇందులో 96 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. మిగిలిన 60 వేల ఎకరాల ఆయకట్టు ఎస్‌ఆర్‌-1, ఎస్‌ఆర్‌-2 రిజర్వాయర్లు, ఎడమ, కుడి కాల్వల పరిధిలో ఉంది.

పెండింగ్‌ పనుల పురోగతి ఎలా ఉంది?

బ్రహ్మంసాగర్‌ జిబిసి, ఒబిసి ప్రాంతాల్లోని పెండింగ్‌ పనులు వేగవంతం చేయాలి. గతంలో ఒబిసి ప్రాంతాల్లోని పెండింగ్‌ పనుల్ని చేపట్ట డానికి కాంట్రాక్టర్‌ ముందుకు రావడంతో పనులు పట్టాలకు ఎక్కించాం. కానీ నిధుల చెల్లింపుల సమస్య కారణంగా నిలిచిపోయాయి. జిబిసి కాం ట్రాక్టర్‌ ముందుకెస్తే 50 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉంది. ఇందులోభాగంగా జిబిసి కింద 20 వేల ఎకరాలు, ఒబిసి కెనాల్‌ ప్రాంతంలో 10 వేల ఎకరాలు వెరసి 30 వేల ఎకరాల ఆయకట్టు అందు బాటులోకి రానుంది.

లైనింగ్‌ పనుల పరిస్థితి ఏమిటి?

బ్రహ్మంసాగర్‌ కుడి కాల్వ 15 కిలోమీటర్లు, ఎడమ కాల్వ 58 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. రూ.9.7 కోట్లతో ఎడమ కాల్వ లైనింగ్‌ పనుల్లో 50 శాతంతో నిలిచింది. నాలుగు దఫాలుగా పిలిచిన టెండర్లలో జెకె కన్‌స్ట్రక్షన్‌ పనులు దక్కించుకుంది. రూ.10 కోట్లతో కుడి కాల్వ పనులు చేపట్టాల్సి ఉంది. నెలాఖరులోపు పెండింగ్‌ బిల్లుల చెల్లింపులకు అవ కాశం ఉంది.

లీకేజీ మరమ్మతుల మాటేంటి?

రూ.25 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. లీకేజీ ప్రాంతాల్లో 36 ఫిల్లర్లను ఏర్పాటు చేయడమైంది. పోలవరం అథారిటీ నిపుణుల నుంచి అందే సూచనలు, సలహాలను బట్టి ముందుకు వెళతాం. దీంతో పాటు మరో 100 మీటర్లలో చెమ్మ తగిలిన ప్రాంతాన్నీ గుర్తించడమైంది. గ్రౌటింగ్‌ ప్రక్రియ సహాయంతో చెమ్మను అరికట్టే ప్రయత్నాలు చేపడుతున్నారు.

కుందూ-పెన్నా లిఫ్టు గురించి చెప్పండి?

కుందూ-పెన్నా ఎత్తిపోతలకు నిధులపై దృష్టి సారించాం. 56 ఎకరాల భూసేకరణ అనంతరం ఎత్తిపోతల పనులు ఊపందుకునే అవకాశం ఉంది. ఎత్తిపోతలను పూర్తి చేసిన అనంతరం ఎనిమిది టిఎంసి లను ఎత్తిపోసే అవకాశం ఉంది.

సర్‌ప్లస్‌ గేట్‌ పరిస్థితేమిటి?

బ్రహ్మంసాగర్‌ సర్‌ప్లస్‌ గేట్‌ సెంట్రల్‌ డిజైనింగ్‌ ఆఫీసర్స్‌ సర్వే చేసి ప్రతిపాదనలు పంపించాం. డ్రాయింగ్‌ సెక్షన్‌ నుంచి అప్రూవల్‌ లభించాల్సి ఉంది.

అనుమతిచ్చేంత వరకూ పోరాటం ఆగదు : ఎస్‌ఎఫ్‌ఐ

మోకాళ్లపై నిల్చుని విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి- కడప అర్బన్‌

వైఎస్‌ఆర్‌ ఆర్కిటెక్చర్‌ అండ్‌ ఫైన్‌ ఆర్ట్స్‌ యూనివర్సిటీకి పర్మిషన్‌ వచ్చేంతవరకు పోరాటం ఆగదని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి పేర్కొన్నారు. ఆదివారం యూనివర్సిటీ ఎదుట విద్యార్థులతో కలిసి మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వైఎస్‌ఆర్‌ అండ్‌ ఆర్కిటెక్చర్‌ యూనివర్సిటీ పై కపట ప్రేమ మానుకోవాలని డిమాండ్‌ చేశారు. ఆర్కిటెక్‌ యూనివర్సిటీలో 500 మంది విద్యార్థులతో 13 డిపార్ట్‌మెంట్లు ఉన్నాయన్నారు. ఆర్కిటెక్చర్‌ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు. 2020, 21, 22 విద్యా సంవత్సరానికి సంబంధించిన సిఒఎ కౌన్సిల్‌ అఫ్‌ ఆర్కిటెక్‌ పరిమిషన్‌ ఇవ్వవలసి ఉందని చెప్పారు. పది రోజుల్లో విద్యా సంవత్సరం పూర్తి అవుతున్న ఇంకా పర్మిషన్‌ లేకపోవడం పై విద్యార్థులు ఆందోళనతో అడుగుతుంటే యూనివర్సిటీ అధికారులు, ఉన్నత అధికారులు అదిగో ఇదిగో అంటూ మోసం చేస్తూనే ఉన్నారని విమర్శించారు. పైగా ప్రభుత్వం యూనివర్సిటీ బిల్డింగులకు రెంటు కడుతుంటే వైస్‌ ఛాన్సలర్‌, కాంట్రటాక్టర్‌కు మధ్య విభేదాల కారణంగా విద్యార్థులను ఇబ్బంది పెడుతూ హాస్టల్‌ లేకుండా ఖాళీ చేయమని చెప్పడం దారుణం అన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాన్ని ఆపేది లేదన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నగర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మనోజ్‌, దీక్షలో కూర్చున్న విద్యార్థులు సాయి రెడ్డి, రామ్‌, మేఘసాయి, పవిత్ర?, సుష్మ,సుధీర్‌, సుధాకర్‌, ఆదిత్య, వసంత్‌, సింధు, మోహన్‌, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మనోజ్‌ పాల్గొన్నారు.



మోకాళ్లపై నిల్చుని నిరసన తెలియజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్‌ : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి ఇ.జి అశోక్‌ కుమార్‌ హెచ్చరించారు. జిల్లాలో 15 రోజుల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై జిల్లా పోలీస్‌ శాఖ జరిపిన దాడుల వివరాలను ఎస్‌పి ఆదివారం వివరించారు. 15 రోజుల్లో జూదమాడుతున్న మొత్తం 159 మందిని అరెస్టు చేసి రూ. 2,85,645 నగదు స్వాధీనం చేసుకుని 22 కేసులు నమోదు చేశారని తెలిపారు. 9 మట్కా కేసులు నమోదు చేసి మొత్తం 16 మంది అరెస్టు చేసి రూ. 50,570 నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే గంజాయి విక్రయిస్తున్న నలుగురిని అరెస్టు చేసి 1.4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని రెండు కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై పోలీస్‌ సిబ్బంది గస్తీ తిరుగుతూ ముమ్మర దాడులు నిర్వహించి 986 మందిపై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 57 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. కోడి పందెం కేసు నమోదు చేసి ఆరుగురిని అరెస్టు చేసి రూ. 5,050 నగదు స్వాధీనం చేసుకున్నారని వివరించారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి మొత్తం 3 కేసులు నమోదు చేసి 13.24 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు పోలీస్‌ శాఖకు ప్రజలు సహకరించాలని, మట్కా, క్రికెట్‌ బెట్టింగ్‌, గ్యాంబ్లింగ్‌, ఇతర నేరాలకు సంబంధించిన సమాచారాన్ని డయల్‌ 112 కు తెలియచేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

కర్నూలుపై అనంతపురం జట్టు విజయం

ప్రజాశక్తి - కడప : జిల్లా క్రికెట్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ సౌత్‌ జోన్‌ అండర్‌ -19 మల్టీ డే క్రికెట్‌ టోర్నమెంట్‌లో భాగంగా కెఒఆర్‌ ఎం క్రికెట్‌ మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో కర్నూలు జట్టుపై ఇన్నింగ్స్‌ 59 పరుగుల తేడాతో అనంతపురం జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో కర్నూలు జట్టు 213 పరుగులు చేసింది. అనంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 486 పరుగులు చేసింది. మూడు వికెట్ల నష్టానికి 115 పరుగుల ఓవర్‌ నైట్‌ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్‌ ప్రారంభించిన కర్నూలు జట్టు రెండవ ఇన్నింగ్స్‌ లో ఫిఫ్టీ వన్‌ పాయింట్‌ వన్‌ ఓవర్లలో 214 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయి ఇన్నింగ్స్‌ 59 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఆ జట్టులోని విష్ణువర్ధన్‌ నాయుడు 87, మహిత్‌ 33 పరుగులు చేశారు. అనంతపురం జట్టులోని వరుణ్‌ సాయి నాయుడు అద్భుతంగా బౌలింగ్‌ ప్రదర్శించి 5 వికెట్లు తీసుకున్నాడు. సాయి ప్రతాప్‌ రెడ్డి 3 వికెట్లు తీసుకున్నాడు.

వైఎస్‌ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నెల్లూరు చిత్తూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ డ్రాగా ముగిసింది. మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో నెల్లూరు జట్టు 338 పరుగులు చేసింది. చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌ లో 318 పరుగులు చేసింది. ఒక వికెట్‌ నష్టానికి 63 పరుగుల ఓవర్‌ నైట్‌ స్కోర్‌ తో చివరి రోజు బ్యాటింగ్‌ ప్రారంభించిన నెల్లూరు జట్టు రెండవ ఇన్నింగ్స్‌ లో 87.0 ఓవర్లలో 384 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని మన్విత్‌ రెడ్డి 97, శాహుల్‌ హామీద్‌ 67, కారుణ్య ప్రసాద్‌ 52 పరుగులు చేశారు. చిత్తూరు జట్టులోని సాయి చరణ్‌ 3, తేజేష్‌ 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్‌ ప్రారంభించిన చిత్తూరు జట్టు ఆట ముగిసే సమయానికి 10.0 ఓవర్లలో ఒక వికెట్‌ నష్టానికి 48 పరుగులు చేసింది. మ్యాచ్‌ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్‌ లో నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌ లో ఆదిత్య సాధించింది.



పోలీస్‌స్టేషన్‌ ఎదుట మృతదేహంతో ఆందోళన చేస్తున్న బంధువులు

రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

- ఒంటిమిట్ట పోలీసుస్టేషన్‌ ఎదుట మృతదేహంతో బంధువుల ఆందోళన
- సిఐ హామీతో విరమణ

ప్రజాశక్తి- ఒంటిమిట్ట

మండల పరిధిలోని మంటపంపల్లి కడప -చెన్నై రైల్వే ట్రాక్‌పై రైలు కిందట పడి లాలయ్య (52) ఆత్మ హత్య చేసుకున్నాడు. దీంతో మృతుడి బంధువులు ఒంటిమిట్ట పోలీస్‌స్టేషన్‌ ఎదుట ఆదివారం సాయంత్రం మృతదేహంతో ఆందోళన చేపట్టారు. పోలీసుల నిర్లక్ష్యంతోనే తన తండ్రి చనిపోయాడని మృతుడి కుమారుడు వాపోయారు. బంధువుల వివరాలు.. మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన లాలయ్య ఇంటికి శనివారం రాత్రి సీతారాపురం గ్రామానికి చెందిన ఖాదర్‌బాషా అనే వ్యక్తి వెళ్లాడు. లాలయ్య భార్యతో ఖాదర్‌బాషా అసభ్య ప్రవర్తించడంతో, లాలయ్య కుమారుడు, బంధువులు కలిసి అతన్ని చితకబాదారు. తరువాత పోలీసులకు వారు సమాచారమిచ్చారు. వారు పట్టించుకోకపోగా దుర్భాషలాడడంతో తీవ్ర మనస్థాపానికి గురైన లాలయ్య ఆదివారం ఉదయం 10.30 గంటలకు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల నిర్లక్ష్యంతోనే తన తండ్రి చనిపోయాడని ఒంటిమిట్ట పోలీస్‌స్టేషన్‌ ఎదుట ఆందోళన చేపట్టారు. తాము ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని డిమాండ్‌ చేశారు. స్పందించిన ఒంటిమిట్ట ఆందోళన స్థలానికి చేరుకుని ఖాదర్‌బాషా, అతని భార్యపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో రాచపల్లికి చెందిన గ్రామస్తులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చంద్రబాబు మోసాలను ప్రజలకు తెలియజేయాలి : వైసిపి

ప్రజాశక్తి - కడప: ప్రజల్లోకి వైసిపి కార్యక్రమాలను విస్తృతంగా తీసుకొని వెళ్లాలని, చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌ బాష, కడప పార్లమెంట్‌ వైసిపి పరిశీలకులు అజయ్‌ రెడ్డి, నగర మేయర్‌ సురేష్‌బాబు పిలుపునిచ్చారు. ఆదివారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వైసిపి రూపొందించిన రీకాల్‌ చంద్రబాబు మేనిఫెస్టో క్యూ ఆర్‌ కోడ్‌ను ఈ సందర్భంగా వైసిపి నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అన్నది ప్రజల్లోకి వెళ్ళాలి అని పిలుపునిచ్చారు. టిడిపి నాయకులు ప్రజల వద్దకు వచ్చినప్పుడు వారిని నిలదీయాలి పిలుపునిచ్చారు. జగన్‌ ప్రభుత్వంలో లబ్ధిపొందిన 1.60 కోట్ల కుటుంబాలు కూటమి నేతలను నిలదీసేలా మనం చైతన్యం చేయాలి అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్‌ నిత్యనందరెడ్డి, పాక సురేష్‌ కుమార్‌, నాయకులుపాల్గొన్నారు.


పెంపుడు కుక్కలకు టీకా వేస్తున్న వైద్యులు

పెంపుడు జంతువులకు టీకా వేయించాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పెంపుడు జంతువులకు టీకా వేయించుకోవాలని పశు సంవర్థక శాఖ ఎడి డాక్టర్ శ్రీధర్‌రెడ్డి సూచించారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని గూడెంచెరువులో కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు వేశారు. పెంపుడు జంతువులలో ఉచిత యాంటీ రేబీస్ టీకాలు వేశారు. 54 కుక్కలకు ఉచితంగా టీకాలు వేశామని డాక్టర్ తెలిపారు. మరో రెండు రోజులు టీకాల కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జూనోటిక్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం, జూనోటిక్ రోగాల బారిన పడకుండా ప్రజలను అప్ర మత్తం చేయడమే జూనోసిస్ డే ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో వైద్యులు జాన్ సుధాకర్, ఆర్.సుధాకర్, హిమబిందు, రాఘవేంద్ర, రమేష్, శిరీష, నాగేంద్ర, రమాదేవి, మౌళి, సిబ్బంది పాల్గొన్నారు


పాపాఘ్ని నదిలో తాగునీటి ఫిల్టర్లను పరిశీలిస్తున్న సర్పంచ్ శ్రీనివాసులు

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లి గ్రామపంచాయతీలో తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు కోరారు. ఆదివారం పాపాఘ్ని నదిలో ఉన్న తాగునీటి ఫిల్టర్లను ఆయన పరిశీలించారు. మూడు ఫిల్టర్లలో పూర్తిగా నీరు రాకపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడిం దన్నారు. సత్వరం కొత్త ఫిల్టర్లను వేసి సమస్య లేకుండా చూడాలని అధికా రులను ఆదేశించారు. అంతవరకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలన్నారు. పుల్లయ్య తోట ప్రాంతంలో తాగునీటి సరఫరా లేకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి బోరుకు అదనపు పైపులు బిగించారు. ప్రజలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాక్టర్ కిందపడి 20 గొర్రెలు మృతి

మరో 12 గొర్రెలకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని నందిపల్లె గ్రామ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ట్రాక్టర్ కిందపడి తాటిమాకుల పల్లెకు చెందిన గంగులయ్య అనే వ్యక్తికి సంబంధించి 20 గొర్రెలు మృతి చెందాయి. మరో 12 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు గంగులయ్య తెలిపిన వివరాల మేరకు.. తమ గొర్రెలకు నీళ్లు తాపించుకొని రోడ్డు పక్కన వెళుతుండగా పులివెందుల నుండి వేగంగా ట్రాక్టరు గొర్రెల మంద పైకి రావడాన్ని గమనించాను. అప్పటికే గంగులయ్య మెల్లగా.. మెల్లగా అని చేయి చూపిస్తున్నా ఒక్కసారిగా గొర్రెల మంద పైకి ట్రాక్టర్ దూసుకొచ్చింది. గొర్రెలను తొక్కుకుంటూ పక్కనే ఉన్న పొలంలోకి ట్రాక్టర్ వెళ్లి నిలబడింది. తాను భయపడి రోడ్డు పక్కకు దూకానని తెలిపారు. 20 గొర్రెలు చనిపోవడంతో దాదాపు రూ.4 లక్షల మేర ఆస్తి నష్టం జరిగింది. ట్రాక్టర్ పులివెందులకు చెందిన టి.ఆనంద్‌దిగా గుర్తించారు. ప్రతిరోజు ఇసుక కోసం వేంపల్లికు వస్తుంటారు. ఈ క్రమంలో అతివేగంగా రావడంతోనే ఈ ప్రమాదం జరిగిందని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ తిరుపాల్ నాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో గొర్రెలు మృతి చెందిన ప్రాంతాన్ని వైసిపి, కాంగ్రెస్, టిడిపి నేతలు పరిశీలించారు. పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి, పులివెందుల సమన్వయకర్త ధృవకుమార్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఎస్పీ జయచంద్రారెడ్డి, వేమాకుమార్, మహమ్మద్ ఇనాయతుల్లా ఘటన స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం బాధితుడికి ఆదుకోవాలని కోరారు.


మృతిచెందిన గొర్రెలను పరిశీలిస్తున్న తులసిరెడ్డి

క్రైం కార్నర్

హత్య కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేశామని డిఎస్పి మురళి నాయక్ తెలిపారు. ఆదివారం సాయంత్రం పట్టణ పోలీస్‌స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నెల 30న బోనాల హసీనా హత్యకు గురైందన్నారు. రెండు రోజుల తర్వాత దుర్వాసన రావడంతో పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలాన్ని పరిశీలించామన్నారు. అక్కడ ఉన్న సిసి కెమెరాల ఆధారంగా దేవిరెడ్డి లిఖిత్‌కుమార్‌రెడ్డిని విచారించామన్నారు. హసీనా వడ్డీ వ్యాపారం చేస్తూ, కరుణకుమారికి డబ్బు ఇచ్చారని, రెండేళ్లవుతున్నా డబ్బు ఇవ్వకపోవడంతో కరినంగా అడిగిందన్నారు. ఈ నేపథ్యంలో కరుణికుమారి కుమారుడు లిఖిత్ కుమార్ రెడ్డి గొంతు మీద, చేతి మీద కత్తితో పొడిచాడని తెలిపారు. హత్యను ప్రోత్సహించిన కరుణకుమారిపై కూడా కేసు నమోదు చేశామని డిఎస్పి తెలిపారు. ఆమె ప్రస్తుతం పరారీలో ఉందన్నారు. త్వరలో అరెస్టు చేస్తామన్నారు. ఆదివారం మధ్యాహ్నం ఉల్లిమెల్ల రింగ్ రోడ్డు ట్రాఫిక్ సిఐ హాజీవల్లి, ఎస్ఐ నారాయణ సిబ్బందితో నిందితుడ్ని అరెస్టు చేశారన్నారు. రిమాండ్ రిపోర్ట్‌తో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామన్నారు. సమావేశంలో ట్రాఫిక్ సిఐ హాజీవల్లి, ఎస్ఐ నారాయణ, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిఎస్పి మురళి నాయక్

ముఖం చాటేసిన మేఘాలు..

పెరిగిన విత్తన ధరలు.. చినుకు రాలక ఆందోళన


విత్తన సాగుకు సిద్ధంగా ఉన్న పొలం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

మేఘాలు ఊరిస్తున్నాయి.. చినుకు రాలకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఖరీఫ్ సాగుకు ప్రస్తుతం మంచి అదును కావడంతో వర్షం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. గత ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల పంట సాగు విస్తీర్ణం భారీగా తగ్గింది. పంట సాగు చేసిన తర్వాత వర్షాలు రాకపోవడంతో ఖరీఫ్ పంటలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాదైనా ఖరీఫ్ సాగు ఆశాజనకంగా ఉంటుందని, అదనంగా పంటల సాగు చేసేందుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. వర్షాలు అప్పుడప్పుడు కురుస్తుండడంతో పులివెందుల నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో రైతులు ఖరీఫ్ సాగుకు కావలసిన ఎరువులను, విత్తనాలను సిద్ధం చేసుకున్నారు. ఖరీఫ్ సాగులో నియోజకవర్గంలో అధికంగా పత్తి, వేరుశనగ పంటలను సాగు చేస్తారు. వేముల, వేంపల్లి, పులివెందుల మండలాల్లో పత్తి సాగు అధికంగా సాగు చేస్తారు. లింగాల, తొండూరు, చక్రాయపేట మండలాల్లో వేరుశనగ పంటను విస్తారంగా సాగు చేస్తారు. సింహాద్రిపురం మండలంలో మాత్రం రబీ పంటగా బుడ్డ శనగ సాగుకు ఆసక్తి చూపుతారు. మే నెలలో కురిసిన వర్షాలకు, బోరు బావుల కింద వేముల, వేంపల్లి మండలాల్లో పత్తి పంటలను సాగు చేశారు. ఖరీఫ్ సీజన్‌లో వర్షాధార భూముల్లో వేరుశనగ సాగుకు రైతులు సన్నద్ధమయ్యారు. మరోవైపు వ్యవసాయశాఖ ద్వారా రాయితీపై విత్తన కాయలు ఇంకా పూర్తిస్థాయిలో సరఫరా కాలేదు. మునుపటి కంటే ధరలు అమాంతం పెంచడంతో అన్నదాతల నెత్తిన భారం పడుతోంది. ఈసారైనా విత్తన విపత్తు తప్పుతుందా.. మునుపటిలా కష్టాలు వెంటాడతాయా అని రైతులు మదనపడుతున్నారు. ఖరీఫ్ సీజన్ సాగు దగ్గర పడుతున్న సమయంలో.. వేరుశనగ పంట ఈనెల 20వ తేదీ వరకు సాగు చేసేందుకు అనుకూలం. ఈ నేపథ్యంలో రైతులు విత్తన తయారీలో నిమగ్నమయ్యారు. ఎరువుల కొరత, విత్తన ధరలు అధికంగా ఉండడంతో సాగు చేయడానికి రైతులు అప్పులు చేయాల్సి వస్తోంది.


విత్తనాలను సిద్ధం చేసుకుంటున్న రైతులు

మోడీ పాలనలో 'ఉపాధి' నిర్వీర్యం


కరపత్రాలు విడుదల చేస్తున్న వ్యవసాయ సంఘ నాయకులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :


గ్రామీణ పేదలు వలస నివారణకు తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జిల్లాలోని వ్యవసాయ కార్మికులందరూ పాల్గొనాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్, ప్రొద్దుటూరు మండల నాయకులు డేవిడ్ కోరారు. ఆదివారం ప్రొద్దుటూరు వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ పనికి వెళ్లే వారికి మంచినీళ్ళు, పనిముట్లు, సమ్మర్, అలవెన్సు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 5 కిలోమీటర్లు దాటితే రానూపోనూ ఆటో ఛార్జీలు ప్రతివారం ఫ్లేస్ స్లిప్పులు బట్వాడా ఇచ్చేవారని, ప్రస్తుతం ఇవన్నీ తీసేశారని తెలిపారు. అడిగితే ప్రతిదానికిపై నుండి నిధులు రావడం లేదని అధికారులు చెబుతున్నారన్నారు. పని ప్రదేశాల్లో ఆన్‌లైన్ మస్టర్ వేయాలన్నారు. లేకపోతే చేసిన పనిని నమోదు కాదన్నారు. కొన్నిచోట్ల నెట్ సరిగా లేకపోతే గంటల తరబడి మస్టర్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందన్నారు. మూడు నాలుగు నెలలు గడిచినా ఉపాధి చేసిన పనులకు డబ్బులు చెల్లించడం లేదన్నారు. ఓ వైపు లక్షల కోట్లు అదానీ అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు రాయితీల పేరుతో డబ్బులు ఇస్తున్నారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం పేదలు పనిచేసే ఉపాధి హామీ పథకానికి మాత్రం నిధులు ఇవ్వడం లేదన్నారు. ఏడాదికి 200 రోజులు పనులు కల్పిస్తూ.. రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో చనిపోయిన వారికి ఐదు లక్షలు బీమా సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు భూ పంపిణీ అమలు చేయాలన్నారు. 11ఏళ్లుగా భూ పంపిణీ జరగడంలేదన్నారు. పేదలకు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని, వెంటనే నివాసం ఉన్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ప్రసాద్, కిషోర్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తా

పాల ఏకరి మండల అధ్యక్షుడిగా గోళ్ల వీరభద్రప్ప నాయుడు

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని కల్లూరుపల్లెకు చెందిన టిడిపి బీసీ సాధికార సమితి పాలఏకరి మండల అధ్యక్షులుగా గోళ్ల వీరభద్రప్ప నాయుడుని నియమిస్తూ నియామక పత్రాన్ని టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు, గుట్ట బాబు అందజేశారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో ఉండే పాలఏకరి కులస్తులను అందర్నీ కలుపుకొని నియోజకవర్గ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆదేశాలు పాటిస్తూ చంద్రబాబు మార్గదర్శకంలో నడుస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోందన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రతి గడపకూ వెళ్లి ప్రజలకు తెలియజేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే నేడు చంద్రబాబు రథసారథ్యంలో పని చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో బీటెక్ రవిని ఎమ్మెల్యేగా చేయాలని కోరారు. గోళ్ళ వీరభద్రప్ప నాయుడు మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్టబాబు)కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పాలఏకిరి సంఘం పెద్దలకు, పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పాలఏకరి కుల సంఘాన్ని మీ అందరి సహాయ సహకారాలతో శక్తివంచన అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నందినేని గంగాధర్ నాయుడు, కాటినేనీ అంజనప్ప నాయుడు, కాటినేని రాజశేఖర్ నాయుడు, పప్పిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, హరి, కోటికే రాజబాబు నాయుడు, టిడిపి బీసీ సాధికార సమితి పాలఏకరి రాజంపేట నియోజకవర్గ కమిటీ మెంబర్ గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు, గురిగింజకుంట లక్షుమయ్య నాయుడు, పసుపులేటి జయరామయ్య, ముద్దుశెట్టి రామయ్య పాల్గొన్నారు.


వీరభద్రప్ప నాయుడును సన్మానించి, మిఠాయి తినిపిస్తున్న పభాకర్ రెడ్డి

కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 9న సమ్మె

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వతిరేకంగా ఈనెల 9న చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బిఎన్ నాగసుబ్బయ్య, రాష్ట్ర నాయకులు నాయబ్ రసూల్ పిలుపు నిచ్చారు. మైదుకూరు పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయ ఆవరణలో సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం నాగ సుబ్బయ్య మాట్లాడుతూ కార్మికులు ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి బడా కంపెనీల యజమానులకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ కార్మికుల శ్రమను దోచుకుతినేలా చట్టాలను మారుస్తున్నారని తెలిపారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమల్లయ్య, సుబ్బరాయుడు సుధాకర్‌రెడ్డి, కమల్ బాషా, నాగ సురేష్ పాల్గొన్నారు.

దువ్వూరు : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకులు నాయబ్ రసూల్ పిలుపునిచ్చారు. దువ్వూరు విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఆదివారం సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. బిజెపి విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఉద్యోగులు పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు. కార్యక్రమంలో మైదుకూరు డివిజన్ యూనియన్ సభ్యులు గుడిసె నరసింహులు, బివి కృష్ణారెడ్డి, శివరామకృష్ణ, తాహిర్ బాషా, పోకల బ్రహ్మయ్య, గూడ రామకృష్ణారెడ్డి, కుమార్ బాబు, అల్తాఫ్ పాల్గొన్నారు.


సన్మానం పొందుతున్న కృష్ణారెడ్డి దంపతులు

ఉద్యోగ విరమణ తప్పనిసరి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, రోజా, రసూల్ మాజీ వైస్ చైర్మన్ కంచర్ల సర్వోత్తమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ చవ్వా కృష్ణారెడ్డి ఉద్యోగ విరమణ కావడంతో ఆదివారం పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డులో ఉన్న శ్రీకర్ ఫంక్షన్ హాల్‌లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరితో ఆప్యాయంగా ఉంటున్న వ్యక్తి ఉద్యోగ విరమణతో దూరమవడం బాధాకరమని పేర్కొన్నారు. కృష్ణారెడ్డి తన శేష జీవితాన్ని ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం విందులో నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బలరామిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

జాతి చైతన్యానికి తోడ్పడాలి

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు 22వ వార్డు మున్సిపాలిటీ పరిధిలోని జోసఫ్‌పేటలో మాదిగ ఉద్యోగుల సంఘం మైదుకూరు మండల కమిటీ నిర్మాణం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి లక్కినేని బాబు అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు పిచ్చుక బాబు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైదుకూరు మండలంలో మాదిగ ఉద్యోగులు క్రియాశీలక పాత్ర వహించాలన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాలు పాటిస్తూ జాతి చైతన్యానికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా నారు సురేష్, ఉపాధ్యక్షులుగా సత్యాల బాలసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శిగా గోపాల్, సహాయ కార్యదర్శిగా దేవగుడి రామకృష్ణ, కోశాధికారిగా ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా రాజేష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని మాదిగ ఉద్యోగులు పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి - పీలేరు

గురుపౌర్ణమి సంద ర్భంగా అరుణాచలం వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడప నున్నట్లు పీలేరు ఆర్‌టిసి డిపో మేనేజర్ బి.నిర్మల ఆదివారం తెలిపారు. గురు పౌర్ణమిని పురష్కరించుకుని ఈ నెల10న పీలేరు నుంచి తిరువణ్ణామల్లె (అరుణాచలం)కు ప్రత్యేక ఆర్‌టిసి బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డిఎం అన్నారు. భక్తుల రద్దీని బట్టి ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు నడుపుతామని తెలిపారు. దర్శనం తోపాటు గిరి ప్రదక్షిణకు అనువుగా బస్సులు నడుపుతున్నామని, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్ నెంబర్ 9441774743 సంప్రదించాలని కోరారు.


సూచనలిస్తున్న టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి

జాబ్‌మేళాకు అపూర్వ స్పందన

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన జాబ్‌మేళాకు అపూర్వ స్పందన లభించింది. కొప్పర్తిలో ఉన్న ఎఐఎల్ డిక్సన్ టెక్నాలజీ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, అక్షిత ఎలివేటర్స్‌లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శ్రీవీరాంజనేయ సర్వీస్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. 180 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. జాబ్‌మేళాను టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ఎఐఎల్ డిక్సన్ కంపెనీతో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు చెప్పారు. మరిన్ని కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గంలో ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం దోహదపడుతున్నట్లు తెలిపారు. డిక్సన్ కంపెనీలో 62 మంది, అక్షిత ఎలివేటర్స్ కంపెనీలో 12 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పుత్తా నారాయణరెడ్డి, హెచ్‌ఆర్ ఎల్లమ్మ, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, వేమాకుమార్, మహమ్మద్ ఇనాయతుల్లా, జబిబుల్లా, మడక శ్రీనివాసులు, వీరభద్ర, గండికోట శివ, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి హామీని నెరవేరుస్తున్న చంద్రబాబు

ప్రజాశక్తి - ఖాజీపేట

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని, కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారని మైదుకూరు నియోజకవర్గ ఖాజీపేట మండల ఐటీడీపీ అధ్యక్షులు రాము యాదవ్, ఏసుపాదం, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరాముల యాదవ్ అన్నారు. ఆదివారం మిడుతూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అమలుపరిచిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓబులరెడ్డి, అంకాల యాదవ్, వీరారెడ్డి పాల్గొన్నారు.


టిడిపిలో చేరిన వారితో నాయకులు

పలు కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వేముల

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి సుపరిపాలనలో తాము సైతం భాగస్వాములవుతామని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీలోకి స్వచ్ఛందంగా చేరికలు పెరుగుతున్నాయని తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి, పేర్ల శేషారెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం పెండ్లూరు గ్రామంలో టిడిపి నాయకుడు కల్లూరి చంద్రవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో రామిరెడ్డి నరసింహారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వంశీ, సింహాద్రి, హరి, విక్రమ్, చంద్ర, గంగులయ్య, రాముని పెద్ద, రాముని చిన్న, లక్ష్మీనారాయణ, మేరీ బాబు, గంగులయ్య టైలర్, రామ్మోని నడిపి, ముత్తయ్య, ముసలయ్య, చిన్నయ్య పార్టీలో చేరారు. కార్యక్రమంలో రాఘవేంద్రారెడ్డి, చెన్నకేశవరెడ్డి, చంద్రసేనరెడ్డి, చిన్న అంకిరెడ్డి, అంకిరెడ్డి, నాగభూషణం రెడ్డి, బాల ఓబుళరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

నేడు లింగాలకు మంత్రి సవిత రాక

ప్రజాశక్తి - లింగాల

మండల కేంద్రమైన లింగాలలో సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత పర్యటించనున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు యమ్మిగనూరు విశ్వనాథరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటింటికి సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారన్నారు. టిడిపి కార్యకర్తలు, నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ

గ్రామోత్సవంలో ఇమాం హుసేన్ పీర్లు

ప్రజాశక్తి - వేంపల్లె

చింతలమడుగుపల్లెలో ఆదివారం పీర్ల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. మత సామరస్యానికి ప్రతిక మొహరం కావడంతో వేంపల్లె గ్రామంలోని హిందు, ముస్లింలు కలిసి పండుగ చేసుకొన్నారు. టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్పీ జయరామిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి నేతలు శివకృష్ణారెడ్డి, మహమ్మద్ ఇనాయతుల్లా, వేమకుమార్ చావిడిలో నిలబెట్టిన ఇమామ్ హుస్సేన్ పీర్లకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. పీర్ల చావిడి కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. గ్రామంలో ఉన్న వారందరూ కలసికట్టుగా పీర్ల ఉత్సవంలో పాల్గొని రంగులు చల్లుకొం టూ పీర్లను జల్లీకి తీసు కెళ్లారు. చింతలమడుగు పల్లెలోని పీర్ల చావిడి వద్ద అగ్నిగుండం ఏర్పాటు చేశారు. పీర్లు జల్దీకి వెళ్లే సమయంలో గ్రామంలో ఉన్న ప్రజలు పీర్లుకు ప్రత్యేక పూజలు చేసి సంబరాలు చేసుకోవడంతో గ్రామం కోలాహలంగా మారింది. చింతల మడుగు పల్లె నుండి వేంప ల్లెలోని పురవీధుల గుండా పీర్లను ఎత్తుకొని పాపాఘ్ని నదిలోకి తీసుకెళ్లారు. ఇమామ్ ఉసేన్ పీర్లు ఊరేగింపుగా రావడంతో వాటిని చూసేందుకు గాంధీరోడ్డులోకి పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చారు. గ్రామో త్సవం వెంబడి డప్పు వాయిద్యాలు, విచిత్ర వేష ధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సిఐ నర్సింహులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్య క్రమంలో పీర్ల చావిడి పూజారులు, చింత లమడుగుపల్లె గ్రామస్తులు పాల్గొన్నారు.